★ మన దేశంలో కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలంటే...

1) పార్లమెంట్‌లో మూడింట రెండువంతుల మెజారిటీ అవసరం.

2) పార్లమెంట్ ఉభయసభల్లో 2/3 వ వంతు మెజారిటీతో పాటు మెజారిటీ రాష్ట్రాలు తీర్మానం చేయాలి.

3) కేవలం రాష్ట్రపతి ఆదేశానుసారం

4) పార్లమెంట్ సాధారణ మెజారిటీ ఆమోదంతో

***(జవాబు: 4)***

---

**1.** 'డెమోక్రసీ' అనే పదాన్ని ఏ భాష నుంచి గ్రహించారు?

1) లాటిన్ 2) ఫ్రెంచ్ 3) గ్రీకు 4) స్పానిష్

**2.** భారత జాతీయ పతాకాన్ని రాజ్యాంగ పరిషత్ ఏ రోజున ఆమోదించింది?

1) 22 జూన్ 1947 2) 22 జులై 1947

3) 22 ఆగస్టు 1947 4) 22 సెప్టెంబరు 1947

**3.** ప్రాథమిక హక్కులు అనేవి భారత పౌరులందరికీ ....

1) స్వాతంత్ర్యానంతరం బ్రిటిష్ వారు ప్రకటించినవి.

2) రాజ్యాంగంలో ముందే పొందుపరిచారు.

3) 1952 పార్లమెంట్ చట్టం ద్వారా కల్పించారు.

4) 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు.

**4.** మన దేశంలో ఏర్పడిన మొట్టమొదటి భాషా ప్రయుక్త రాష్ట్రమేది?

1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్

3) కేరళ 4) పశ్చిమ బంగ

**5.** భారత రాష్ట్రపతిగా పదవిలో కొనసాగుతున్న వ్యక్తి భారత రాజ్యాంగం ప్రకారం...

1) ఎన్నిసార్లయినా కొనసాగవచ్చు

2) తిరిగి ఎన్నికయ్యే వీల్లేదు.

3) ఒక్కసారి మాత్రమే తిరిగి ఎన్నిక కావచ్చు

4) నిర్దేశించిన వయోపరిమితి మేరకు ఎన్నికవ్వొచ్చు

**6.** భారతదేశంలో రెండు రాజ్‌భవన్‌లు ఉన్న నగరం?

1) హైదరాబాద్ 2) చెన్నై

3) అమరావతి 4) చండీగఢ్

**7.** కింద పేర్కొన్న వాక్యాల్లో సరికానిది?

1) రాష్ట్రపతి పదవీకాలం అయిదేళ్లు

2) రాష్ట్రపతి కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారిని నియమిస్తారు.

3) రాష్ట్రపతి రాజీనామా చేయదలిస్తే తన రాజీనామా పత్రాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సమర్పిస్తారు.

4) రాష్ట్రపతి సర్వ సైన్యాధ్యక్షుడిగా వ్యవహరిస్తారు.

**8.** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏర్పడే వివాదాలను పరిష్కరించే అధికారం ఎవరికి ఉంది?

1) రాష్ట్ర హైకోర్టు 2) సుప్రీంకోర్టు

3) అటార్నీ జనరల్ 4) ఆడిటర్ జనరల్

**9.** మన దేశంలో 18 ఏళ్లు నిండిన ప్రతి వ్యక్తికీ ఓటుహక్కు కల్పించారు. దీని ప్రకారం ప్రతి వ్యక్తికి ఓటుహక్కు ఒక...

1) వ్యక్తిగత హక్కు 2) ప్రాథమిక హక్కు

3) వారసత్వపు హక్కు 4) రాజకీయ హక్కు

**10.** ప్రజాహితం కోసం రూపొందించిన ఏదైనా ఒక బిల్లు ఏ సందర్భంలో చట్టంగా మారుతుంది?

1) లోక్‌సభలో ఆమోదం పొందిన తర్వాత

2) లోక్‌సభ, రాజ్యసభల ఆమోదం పొందిన తర్వాత

3) లోక్‌సభలో నెగ్గిన బిల్లు రాష్ట్రపతికి చేరిన వెంటనే.

4) పార్లమెంట్, రాష్ట్రపతి ఆమోదించిన తర్వాత

**11.** కేంద్ర మంత్రిమండలి ఎవరికి బాధ్యత వహిస్తుంది?

1) స్పీకర్ 2) రాష్ట్రపతి

3) పార్లమెంట్ 4) ముఖ్యమంత్రులకు

**12.** భారత రాజ్యాంగంలోని ఎన్నో అధికరణం బాలకార్మిక వ్యవస్థను నిషేధించింది?

1) 24 వ అధికరణ 2) 18 వ అధికరణ

3) 36 వ అధికరణ 4) 17 వ అధికరణ

**13.** పార్లమెంట్ ఉభయసభల సభ్యుల అనర్హతకు సంబంధించి నిర్ణయాన్ని ప్రకటించే ముందు రాష్ట్రపతి ఎవరి సలహా తీసుకోవాలి?

1) సుప్రీం కోర్టు 2) ఎన్నికల సంఘం

3) భారత అటార్నీ జనరల్

4) భారత సొలిసిటర్ జనరల్

**14.** కింది ఏ సభను ఎగువ సభగా పేర్కొంటారు?

1) లోక్‌సభ 2) విధానసభ

3) రాజ్యసభ 4) పైవన్నీ

**15.** హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని ఎలా తొలగిస్తారు?

1) గవర్నర్, రాష్ట్ర శాసన మండలి చేసిన మూడింట రెండు వంతుల మెజారిటీ తీర్మానంతో

2) రాష్ట్రపతి, పార్లమెంట్‌లో హాజరైన సభ్యుల్లో మూడింట రెండు వంతుల మెజారిటీ తీర్మానం ద్వారా

3) రాష్ట్రపతి, రాష్ట్ర ముఖ్యమంత్రి సిఫారసు మేరకు

4) రాష్ట్రపతి, కేంద్ర న్యాయశాఖామంత్రి సిఫారసు మేరకు

**16.** జాతీయ జలవనరుల పరిషత్ అధ్యక్షుడెవరు?

1) ప్రధానమంత్రి 2) రాష్ట్రపతి

3) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

4) మానవ వనరుల శాఖామంత్రి

**17.** ప్రభుత్వ ఖాతాల సంఘం తన నివేదికను ఎవరికి సమర్పిస్తుంది?

1) స్పీకర్ 2) పార్లమెంటరీ వ్యవహారాల శాఖామంత్రి

3) రాష్ట్రపతి 4) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్

**18.** భారత రాజ్యాంగంలో ఎన్నిరకాల అత్యవసర పరిస్థితులు ఉన్నాయి?

1) 4 2) 2 3) 3 4) 1

**19.** పౌరహక్కులను ఏ హక్కులుగా పిలుస్తారు?

1) రాజకీయ హక్కులు 2) ప్రాథమిక హక్కులు

3) సహజ హక్కులు 4) చట్టబద్ధ హక్కులు

**20.** ఒక వ్యక్తిని అక్రమంగా నిర్బంధించినట్లయితే అతడిని విడుదల చేయాలని కోర్టు జారీ చేసే రిట్ ఏది?

1) ప్రొహిబిషన్ 2) కోవారెంటో

3) సెర్షియోరరీ 4) హెబియస్ కార్పస్

**21.** కిందివాటిలో విస్తీర్ణపరంగా దేశంలోకెల్లా పెద్ద లోక్‌సభ నియోజకవర్గం ఏది? ?

1) లద్దాఖ్ (జమ్మూ కశ్మీర్) 2) బళ్లారి (కర్ణాటక)

3) వారణాశి (యూపీ) 4) రాయ్‌బరేలీ (యూపీ)

**22.** రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్యక్షుడిని ఎవరు నియమిస్తారు?

1) ముఖ్యమంత్రి 2) గవర్నర్

3) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

4) రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి

**23.** ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల నుంచి తొలగించారు?

1) 42 2) 40 3) 44 4) 17

**24.** మన దేశం ఇతర దేశాలపై యుద్ధం/ శాంతిని ప్రకటించడానికి కావాల్సిన చట్టపరమైన అధికారం ఎవరికి ఉంది?

1) పార్లమెంట్ 2) కేంద్ర మంత్రిమండలి

3) రాష్ట్రపతి 4) ప్రధానమంత్రి

**25.** కిందివారిలో ఎవరిని లోక్‌సభ సంరక్షకులు (కస్టోడియన్)గా పరిగణిస్తారు?

1) రాష్ట్రపతి 2) ఉపరాష్ట్రపతి

3) లోక్‌సభ స్పీకర్ 4) ప్రధానమంత్రి

**26.** రాష్ట్రమంత్రుల జీతాలను ఎవరు నిర్ణయిస్తారు?

1) పార్లమెంట్ 2) గవర్నర్

3) రాష్ట్ర శాసనసభ 4) రాష్ట్రపతి

**27.** ఒక రాష్ట్ర సరిహద్దులను మార్చడానికి ఎవరికి అధికారం ఉంది?

1) కేంద్ర మంత్రిమండలి 2) ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి

3) ముఖ్యమంత్రి సిఫారసు మేరకు రాష్ట్రపతి

4) పార్లమెంట్

**28.** మన రాజ్యాంగంలో పొందుపరచిన 'అత్యవసర పరిస్థితి'ని ఏ దేశ రాజ్యాంగం నుంచి తీసుకున్నారు?

1) అమెరికా 2) జర్మనీ 3) ఆస్ట్రేలియా 4) కెనడా

**29.** ఏదైనా ఒక బిల్లు ద్రవ్యబిల్లా? కాదా? అని నిర్ణయించేదెవరు?

1) లోక్‌సభ సభాపతి 2) రాష్ట్రపతి

3) ప్రధానమంత్రి

4) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**30.** భారత ప్రభుత్వానికి 'ముఖ్య న్యాయాధికారి'గా వ్యవహరించేది ఎవరు?

1) కేంద్ర న్యాయశాఖా మంత్రి 2) ఆడిటర్ జనరల్

3) భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

4) భారత అటార్నీ జనరల్

**31.** రాష్ట్ర శాసనసభ స్పీకర్ తన రాజీనామా పత్రాన్ని ఎవరికి సమర్పిస్తారు?

1) శాసనసభ డిప్యూటీ స్పీకర్‌కు 2) గవర్నర్‌కి

3) ముఖ్యమంత్రికి

4) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి

**32.** ప్రాథమిక హక్కుల అమలుకు రిట్‌లు జారీచేసేది?

1) సుప్రీంకోర్టు, హైకోర్టు 2) జిల్లా కోర్టులు

3) కేంద్ర ప్రభుత్వం 4) స్వచ్ఛంద సంస్థలు

**33.** భారతదేశంలో సమాఖ్య విధానానికి మూలం ఏమిటి?

1) మన దేశంలో అమల్లో ఉన్న ద్వంద్వ పౌరసత్వం

2) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార పంపిణీ

3) కేవలం ఏకకేంద్ర ప్రభుత్వ విధానం

4) పైవన్నీ

**34.** కేంద్ర ప్రభుత్వానికి కింది ఏ జాబితాపై పూర్తి అధికారం ఉంది?

1) ఉమ్మడి జాబితా 2) రాష్ట్రజాబితా

3) కేంద్ర జాబితా 4) 1, 2 రెండూ

**35.** హైకోర్టు న్యాయమూర్తుల జీతభత్యాలను దేన్నుంచి చెల్లిస్తారు?

1) భారత ఆగంతుక నిధి 2) భారత సంఘటిత నిధి

3) రాష్ట్ర సంఘటిత నిధి 4) నిర్దేశించలేదు

**36.** రాష్ట్ర గవర్నర్‌తో ప్రమాణ స్వీకారం చేయించేది?

1) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి 2) రాష్ట్రపతి

3) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి 4) ముఖ్యమంత్రి

**37.** రాజ్యసభలో రాష్ట్రాల ప్రాతినిధ్యం ఏవిధంగా ఉంటుంది?

1) అన్ని రాష్ట్రాలకు సమానం

2) విస్తీర్ణపరంగా ప్రాతినిధ్యం

3) ప్రధానమంత్రి ఆకాంక్ష మేరకు

4) జనాభా ప్రాతిపదికన

**38.** రాష్ట్ర గవర్నర్ తన పదవీ కాలం ముగియక ముందే రాజీనామా చేయాలని భావిస్తే, ఎవరికి ఇవ్వాలి?

1) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి 2) రాష్ట్రపతికి

3) ప్రధానమంత్రికి

4) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి

**39.** రాష్ట్ర ఆగంతుక నిధిని నిర్వహించేది ఎవరు?

1) రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి

2) ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి 3) గవర్నరు

4) రాష్ట్ర ముఖ్యమంత్రి

**జవాబులు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1-3 | 8-2 | 15-2 | 22-2 | 29-1 | 36-3 |
| 2-2 | 9-4 | 16-1 | 23-3 | 30-4 | 37-4 |
| 3-2 | 10-4 | 17-1 | 24-3 | 31-1 | 38-2 |
| 4-2 | 11-3 | 18-3 | 25-3 | 32-1 | 39-3. |
| 5-1 | 12-1 | 19-2 | 26-3 | 33-2 | |
| 6-4 | 13-2 | 20-4 | 27-4 | 34-3 | |
| 7-3 | 14-3 | 21-1 | 28-2 | 35-3 | |

appsgroup.blogspot.com